# నాన్నా! పులి కథ

అడవి ప్రక్కనే ఒక ఊరు ఉండేది. ఆ ఊరిలో రంగన్న అనే కొంటే పిల్లవాడు ఉండేవాడు. రంగన్న ఒకరోజు తండ్రితో కలిసి పొలం వెళ్ళాడు.

"నువ్వు ఈ మేకలకు కాపలా కాస్తూ చెట్టు కింద కూర్చో. పులి వస్తే గట్టిగా పిలు. వెంటనే మేము వచ్చేస్తాం" అని రంగడి తండ్రి పొలం పని చేసుకోసాగాడు.

కాసేపటికి అతనికి ఏదైనా కొంటె పని చేయాలనిపించింది. వెంటనే "నాన్నా! పులి, నాన్నా! పులి" అంటూ అరిచాడు

prepared by G. Venugopal, M.Com, B.Ed, 8500218589



పొలంలో పని చేసుకుంటున్న రంగన్న తండ్రి, కూలీలు పరుగెత్తుకుంటూ వచ్చారు. "హి... హి... పులి లేదు గిలి లేదు. ఊరికే తమాషా చేసాను" అన్నాడు రంగన్న. వాళ్ళు రంగన్నని మందలించి తిరిగి పనిలోకి వెళ్ళిపోయారు.

కాసేపయ్యాక మళ్ళీ రంగన్న మొదటి సారిలానే "నాన్నా! పులి,నాన్నా! పులి" అని అరిచాడు. నిజంగా పులి వచ్చిందని రంగన్న తండ్రి, కూలీలు మరలా పరుగు పరుగున వచ్చారు. కాని పులి కనిపించలేదు. వారు కోప్పడి వెళ్ళిపోయారు.


by Venugopal

కాసేపటికి నిజంగానే పులి వచ్చింది. రంగన్న 'నాన్నా!పులి' అని అరిచాడు. రంగడి నాన్న, కూలీలు మరలా తమాషాకే అరుస్తున్నాడని అనుకుని ఎవ్వరూ రాలేదు. రంగన్న భయంతో వణికిపోయి తెట్టుటాటున దాక్కున్నాడు. తనను తాను రక్షించుకున్నాడు. పులి రెండు మేకలను దొరకపుచ్చుకొని అడవిలోకి పరిపోయింది.

అందుకే తమాషా కోసమైనా అబద్ధం ఆడకూడదు.

prepared by G. Venugopal, M.Com, B.Ed, 8500218589


by Venugopal